పత్రికా ప్రకటన-1 రంపచోడవరం అక్టోబరు 29,2019.

గిరిజన రైతాంగాన్ని ప్రభుత్వ రాయితీల ద్వారా ప్రోత్సాహించి వారి పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు కల్పనకై వ్యవసాయానుబంధ అధికారులు అన్ని విధాలుగా తోడ్పాటునందించి సేంద్రీయ ఉత్పత్తుల సాధన ద్వారా అదనపు ఆదాయాన్ని ఆర్జించేందుకు కృషిచేయాలని ఐటిడిఎ పి.ఓ నిషాంత్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన స్ధానిక ఐటిడిఎ కార్యాలయములో ప్రాధమికరంగ సెక్టారు అధికారులతో సమావేశం నిర్వహించి ఆయారంగాలలో సాధించిన పురొగతిపై సమీక్షించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని అందించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసి అర్హులందరికి న్యాయబద్దంగా వారి వారి ఖాతాలలోనిధులు జమ చేయాలని వ్యవసాయాదికారులను ఆదేశించారు. ఆదార్ సీడింగ్, ప్రజా సాధికార సర్వే నిర్వహణ, విఆర్ఒ ధృవపత్రాలు జారీ, రైతుల అందుబాటు, మరణించిన రైతుల స్ధానే వారి కుటుంబాలకు లీగల్ ఎయిర్ ద్వారా సాయాన్ని అందించడం, కౌలుదారు చట్ట ప్రకారం కౌలు రైతులకు సాయాన్ని రెవిన్యూ, వ్యవసాయాదికారుల సమన్వయంతో అందించాలన్నారు. నవంబరు 2వ తేదీనాటికి రైతుభరోసా సాయాన్ని అందించే ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. పంటల సస్యరక్షణ, పంటల సాగు విస్తీర్ణాలు, పూత దశలు, కోతలు గురించి ఆరా తీసి వరి ఉత్పత్తులు చేతికందేనాటికి ధాన్యంకొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. మిని రైస్ మిల్లులు ఏర్పాటు చేసిన చోట సేంద్రీయంగా పండించిన వరి ధాన్యాన్ని బియ్యంగా మార్చి సేంద్రీయ బియ్యంగా గిరి డైమాండ్ పేరిట జి.సి.సి ద్వారా అమ్మేందుకుఅన్నిచర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వ్యవసాయశాఖ ఉన్నతాదికారుల ద్వారా గిరి డైమాండ్ సేంద్రీయ బియ్యంఉత్పత్తులుగా గుర్తింపు ధృవపత్రాల జారీకి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా జీడిమామిడికి సేంద్రీయ ఉత్పత్తులుగా గుర్తింపు ఇచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆవాసాలవారీ వరి., జీడిమామిడి రైతు లబ్దిదారులును గుర్తించాలన్నారు. గిరిజన ప్రాంతాలలో ఖరీఫ్, రబీ సీజన్లలో అపరాల సాగుకై విత్తనాలు రాయితీ పై అందించాలన్నారు. వచ్చిన ఉత్పత్తులను సేంద్రీయ ఉత్పత్తులుగా గిట్టుబాటుధరకు అమ్ముకునేలా అన్ని విధాలుగా తోడ్పాటునందించాలన్నారు. భూసార పరీక్షలు నిర్వహణ కార్డులు జారీ, సూక్ష్మపోషకాలు సరఫరా అంశాలపై సమీక్షించి అవసరమైన వారి సూక్ష్మపోషకాలు అందించాలన్నారు. ప్రధానమంత్రి కిసాన్ మాన్ ధాన్ యోజన క్రింద 18-45 మధ్య వయస్సుగల రైతులకు ఇన్సూరేన్సు కమ్ పింఛన్ పధకాన్ని వర్తింప జేయాలని ఆదేశించారు.వీరు నెలకు 40 రూపాయలనుంచి 200 వరకు ప్రిమియంను వయస్సుల వారీగా చెల్లించాల్సివుంటుందని, 60 సంవత్సరాలు వయస్సు రాగానే రూ 3 వేలు పింఛన్ నెల నెలా అందుతుందన్నారు. కౌలుదారు చట్టం, రుణ అర్హత కార్డులు జారీ చేస్తూ రైతులకు మేలు చేకూర్చాలన్నారు. ఎంతమందికి వైఎస్ఆర్ రైతు భరోసా క్రింద ఇప్పటివరకు నిధులు వారి వారి ఖాతాలో జమ కాబడ్డాయో వారి జాబితాలను సంబందిత పంచాయితీకార్యాలయంలో ప్రదర్శింపజేయాలని, అదేవిధంగా తిరస్కరించబడినవారిజాబితాలను ప్రదర్శించాలన్నారు. రైతు భరోసా సాయాన్ని రైతు పూర్వపు బకాయిలకు ఎట్టి పరిస్దితులలోను జమ చేయరదాని ఇప్పటికే బ్యాంకర్లుకు సూచించామన్నారు. ఉద్యాన పంటల సాగుకై ట్రైకార్ ద్వారా యాంత్రీకరణ పనిముట్లు సరఫరా కొరకు ప్రతిపాదించిన నిధులు, వినయోగాలుపై ఆయన సమీక్షించారు. జీడిమామిడి ప్రత్యేక ప్రాజెక్టు, సీతాఫలం, తదితర ఉద్యాన తోటల సాగు, యాంత్రీకరణ పనిముట్లు, కొనుగోలు వాటి మన్నిక గూర్చి చర్చించి మంచి నాణ్యత కలిగిన పనిముట్లు రైతాంగానికి అందించాలని ఆదేశించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా పశు

వుల వాక్సినేషన్, వైద్యసేవల సరళిని ఆయన సమీక్షించి మేలు జాతి పశువులను వివిధ పథకాలు ద్వారా మంజూరు చేస్తూ రైతులకు అదనపు ఆదాయం సమకూర్చాలన్నారు. మల్బరీ సాగు విస్తీర్ణాన్ని మరో 100 ఎకరాలుకు పెంచుతూ సాగుపట్ల గిరిజనులలో ఆసక్తిని రగిలించి వారిని ప్రోత్సాహిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని అందుకునేలా అన్ని విధాలుగా చేయూత నందించాలన్నారు. నీలి విప్లవం పేరిట ప్రభుత్వం చేపట్టిన పథకం ద్వారా రాజవొమ్మంగి మండలంలో ఒక రైతు తన 1.5 ఎకరాలు విస్తీర్ణంలో చేపల చెరువులను ఉపాధి హామీ అనుసంధానంతో త్రవ్వి ఆ చెరువులో ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన 12 వేలు పింగర్ లింక్ చేపపిల్లలకు తోడు మరొ 8 వేలు చేపపిల్లలను చెరువులో వేసి పెంచుతూ ఏడాదికి సుమారుగా రూ లక్ష లు ఆదాయాన్ని ఆర్జించాడని దీనిలో రైతు పెట్టుబడి రూ 30 వేలు కాగా అతనికి ఏడాదికి రూ 70 వేలు ఆదాయం పొందాడన్నారు. పెట్టుబడిలేని ప్రకృతి సేద్య విధానాల ద్వారా పండించిన సేంద్రీయ కూరగాయల సాగును ప్రొత్సాహిస్తూ తద్వారా వచ్చిన కూరగాయల ఉత్పత్తులను రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారం వద్ద ఒక కంటేన్నరును అద్దెకు తీసుకొని రెండు నెలల పాటు అమ్ముకునేలా ఒక పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు ఆయు తెలిపారు. ఈ ప్రయోగం సత్ఫలితాలను ఇస్తే శాశ్వత ప్రాతిపదికను కంటేన్నరును కొనుగోలు చేసి నిరంతరం అమ్మకాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చిన్నతరహా అటవీ ఫల సాయాలు, వ్యవసాయ ఉత్పత్తులు ధళారీలు చేతికి వెళ్లకుండా పండించిన రైతులే గిట్టుబాటు ధరకు రైతు ఉత్పత్తిదారులు సంఘాలు, వెలుగు, జి,.సి.సి.లకు అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఎడిలు డి శ్రీనివాసరెడ్డి, ఎస్ శ్యామల, ఎన్ దైవకుమార్, పిహెచ్ఓ వై సత్యనారాయణ, ఎపిడి వై లక్ష్మయ్యబాబు, పశుసంవర్ధక శాఖ వైద్యులు ఎన్ ప్రియాంక, పట్టు పరిశ్రమాదికారి ఐ శ్రీనివాసరావు, మత్స్య అభివృద్ధి అధికారి ఎన్ రమేష్, తదితరులు పాల్గొన్నారు. పోటోలు -3